# చాపక్రింది నీరు

ఆరుద్ర

నలభై ఏళ్ళ అప్పలస్వామి వెయ్యిన్నర గాలి వానలని చూసిన బిళ్ళబంట్రోతు నల్లెండ నిప్పులు చెరుగుతున్నవేళ సబ్ మేజస్ట్రేటు దొరవారి దివ్యసముఖ లో చేతులు కట్టుకొని 'చిత్తంబాబూ' అని మనవి చేసుకొంటున్న అప్పలస్వామి—మనస్సులో మీసాలు మెలివేసుకొంటూ అతితారస్థాయిలో 'పిల్లకాకికేమి తెలుసు ఉండేలుదెబ్బ' అని సంబాళించుకొంటున్నాడు మేజస్ట్రేటు కామరాజు, గదిలో విచ్చలవిడిగా తిరగవలసిన గాలినీ, గోడమీదనుంచి నణుగుతున్న గడియారాన్నీ కూడా గడగడలాడించే గొంతుకతో 'ఇకమీదట ఇలాంటి తెలివి తక్కువ పనులు జరిగితే సహించేది లేదు' అని చెప్పబోతూ ఎవరో కొట్టినట్టు దిగ్గునలేచి ఆధూకుడుతో ముందు-వెనకనున్న కుర్చీనీ ముందున్న అప్పలస్వామినీ పడత్రోసి ఆ ఆ సామీ శరీరాన్ని ఊపిరాడనీయనంత విషమంగా నలిపి, రక్కి చేతులు దులువుకొన్నాడు అప్పల స్వామి తన మొఖంమీద చెమటనీ, జరిగిన గల్లంతునీ ఒక్కసారే తుడిచేసుకొని 'బాబూ సంజకడ దర్శనం చేసుకొని మనవి చేసుకొంటాను' అని నిష్క్రమించేడు

కామరాజు సబ్ మేజస్ట్రేట్ అయిన దగ్గర్నుంచీ వారిజాక్షులందూ వైవాహికములందూ వల్లమాలినంత కోపాన్ని చూపెడుతున్నాడు అగ్నిపర్వతాలు ఎందుకు లోలోపల కుములుతాయో అప్పలస్వామికి సమగ్రంగా తెలుసు అందుచేతే అంతకు అయిదు నిముషాలకి ముందు జరిగిన సంఘటనకి మూలకారణం అయేడు కామరాజు పుణ్యానికి పోకపోబట్టి తాను పాపాన్ని ఒడికట్టుకొన్నాడు

అయిదు నిమిషాల క్రిందట కామరాజు ఆఫీసు చేసుకొంటూ ఉంటే ఒకానొక పూరించిన గాలి బుంగ, తీర్చిదిద్దిన నల్లరాతి బొమ్మ సానపట్టిన సూరకత్తి అయిదు పువ్వులూ విసిరే ఆరో-మరో పువ్వు బెదురుచూపులతో తేలిపోయే అడుగులతో గద్గదస్వరంతో లోపలికి ప్రవేశించి "బాబూ! అన్యాయం జరిగిపోతున్నాది పొయ్యికిందకీ పొయ్యిమీదకీ లేదు కటాక్షించాలి?' అని వాపోయింది బోములో తప్ప ముఖాముఖిని ఆడవాసన సహించలేని కామరాజు అసలు సమస్యని విచారించకుండా అందుబాటులో ఉన్నకాగితాలమీద బరువు నిమిత్తం ఉపయోగపడే గాజుదిమ్మని చేతపట్టి పిడికిలితో దాన్ని పిండేందుకు అప్రయత్నంగా ప్రయత్నించి ఎదురుగుండా ఉన్న జవరాలిని తేరిపారిచూసి అనుకోకుండా చేతిలోని బరువుని సత్తువపూరా విసరికొట్టేడు తేరిపారి చూడడంలో ఏం జ్ఞాపకమొచ్చిందోగాని దెబ్బమోకసిగా తగిలేందుకు తగినంత పిచ్చి సత్తువ చేతికివచ్చింది

దెబ్బతిన్న లేడి మూర్ఛపడినంత బెదరిప్రాణాలు పిడికిట పట్టుకొని ఒక్కత్రుటికాలంలోనే పైకిపోయే త్రోవకోసం గదంతా నృత్యంచేసింది. ఆ





http://www.maganti.org/

వృత్యంలో ఆ తృటిలోనే మానవశరీరంయొక్క భాగసులన్నీ గదిలో ఒలికేయి వసంతకాలపు వృక్షసంపద శారదరాత్రుల వెన్నెలసిరులు, ఒంటరి తనంమో_స్తరుగా అమాయకంగా కొరడుబారేటంత శీతలంగా గదినిండా వర్షించేయి ఆవరదలో కామ రాజు కొట్టుకొని పోకుండా అతడి ముందున్న మేజాబల్ల ఆనకట్ట అవడం అతడి దురదృష్టం అందుకే అయిదు నిమిషాల తరవాత అప్పలస్వామికి ఆ అవస్థ పట్టింది

మూడేళ్ళ క్రిందట కామరాజు కలెక్టరాఫీసులో సాదా గుమస్తా లక్షణంగా పరీక్షలు పాసయి బుద్ధిగా పనిపాట్లు చేసుకొంటూ సవినయంగా బంధుమిత్రులలో తిరుగుతూ పనికొచ్చే దరిద్రుడై బతుకుతూ ఉండేవాడు వేలునిడిచిన మేనమామ తాసీల్దారుగా వెలిగిపోతూఉంటే కామరాజు ఒక ప్రక్క తన ఉద్యోగంచూసుకొంటూ, మేనమామ ఆఫీసుకి పడి నంత గుమస్తాపని జీతం భత్యం అడక్కుండా ఇరవై నాలుగు గంటలూ చేసిపెడుతూ ఉండేవాడు ఇంట్లో నాలుకగా మసలేవాడు వచ్చిపోయే పెద్దమనుష్యులు కామరాజుని అంత ప్రయోజకుడిగా తయారు చేస్తున్నందుకు మేనమామని వేనోళ్ళ పొగిడేవారు

కామరాజు బావ చెప్పిన పాఠాలవల్ల తాసీల్దారు గారి పెద్ద కూతురు స్కూలుఫైనలు పాసయింది కామరాజు బాబు రెప్పవాల్చకుండా ఉండబట్టి ఇంట్లో పోయిన వెండిసామాను మళ్ళాదొరికింది కామరాజు తండ్రి ఉపచారాలు చేయబట్టి మంచంపట్టినవాళ్ళు లేచి తిరుగుతున్నారు కామరాజుగారు కోప్పడతారేమోనని ఇంట్లో పనిమనుష్యులు కుక్కిన పేను లలా చెప్పుచేతలలో ఉన్నారు కామరాజుగారు కోప్పడబట్టే సంగీతం మేష్టరు రాజీనామా పెట్టి సెలవు పుచ్చుకొన్నాడు. కామరాజే లేకపోతే తాసీల్దారుగారు గుండెమీద చెయ్యివేసుకొని నిద్ర పోగలడా?

కామరాజు మీద ఆయింటిల్లిపాదీ గంపెడాశలు పెట్టుకొన్నారు ఆవచ్చే మాఘంలో వాళ్ళపెద్దమ్మాయిని అప్పటికి ఢిల్లీ కాపురస్తులున్నూ-కేంద్ర ప్రభుత్వపు ఉన్నతస్థానాలలోని ఒకానొక దానిని అలంకరించినటువంటిన్నీ- మహారాజశ్రీ రావుబహదూరు ఎన్ ఎన్ శర్మగారి జ్యేష్టపుత్రుడు రామారావుకి ఇచ్చి వివాహం చేయడానికి పెద్దలు నిశ్చయించేరు కామరాజు దగ్గర ఉండి పెళ్ళిపనులు చేయిస్తే కయ్యానికి దువ్వడానికి వియ్యాల వారికాళ్ళు కదలవు అయితే ఒకొక్క రోజూ వెళిపోతూ శుభలేఖలు అచ్చువేయించవలసిన రోజు ఇంకోవారం రోజులుండనగా ఇవాళ కామరాజు మంచానపడ్డాడు

కామరాజు అనారోగ్య కారణాలు కారణం అవడంవల్ల కాకపోయినా పెళ్ళికొడుకు సీమవెళ్ళి చదువుపూ_ర్తిచేసుకొంటానన్న కారణంవల్లా లోపాయికారీగా ఇంతకన్నా మంచి సంబంధం ఇంతకన్నా మంచి కట్నంతో ఎదురుపడడంవల్లా పెళ్ళి కాస్తా ఆగిపోయింది తాసీల్దారుగారి ఇంటిల్లిపాదీ పుట్టెడు దిగులుతో ఉంటే కామరాజు ఎలాగున్నాడో చూడడానికి ఎలావస్తారు కామరాజే పత్యంతిని తాసీల్దారుగారిని పరామర్శించేడు

ఆయన ఈ పెద్దస్థితుల్లో ఉన్నవాళ్ళ పోయీ కాలపు బుద్ధులమీద అనర్గళంగా ఉపన్యాసమిచ్చి తన కూతుర్ని వారాలు చేసుకొని బ్రతికే వాడికైనా ఇస్తానుగాని ఆఫీసర్ల కొడుకులకి ఇవ్వనన్నారు అలాగైతే తన కెందుకు ఆ పిల్లనివ్వకూడదని కామరాజు ప్రశ్నించేడు తాసీల్దారుగారు ఏదో మాట వరసకి అన్నారుగానీ కామరాజుకి ఊరా? పేరా? ఉప్పా? పత్రా? ఆస్తి ఏముందని చూసుకుస్తారు? గౌరవనీయమైన స్థానాన్ని అలంకరిస్తున్నాడు కనుకనా? సమానవియ్యం సమానకయ్యం అన్నారన్నారు పెద్దలు తాసీల్దారుగారి తండ్రి నీళ్ళబిందెలు మోసి కొడుకుని ఇంతవాడిని చేశారు నిజమేగానీ, నేటికి కూడా కామరాజు నాన్న పౌరోహిత్యం చేస్తున్నాడు,

కామరాజు మరి తాసీల్దారుగారి గుమ్మ మెక్క లేదు పెద్దమ్మాయి ఇంటరులో చేరింది వెండి



http://www.maganti.org/

సామానుల లెక్క సవ్యంగానే ఉంది. ఎవరూ గుండె లంపేసుకుకొని మంచాన పడలేదు. పని మనుష్యులు సజావుగానే పనిచేస్తున్నారు. కొత్తసంగీతం మేస్టరు కొత్తసంగీతం చెపుతున్నాడు. అమ్మాయి తన మొగుణ్ణి తనే వెతుక్కుంటుందని నిశ్చింతగా రాత్రుళ్ళు గుర్రుపెట్టి మరీ నిద్రపోతున్నారు. కామరాజు లేని కొరత రోజున్నరలో మాసిపోయింది.

మూడేళ్ళలో కామరాజు పాములని దాటుకొంటూ గబగబా నిచ్చెనలు ఎక్కేసి అష్టాలూ చెమ్మాలూ తక్కువ కాకుండా పండిపోయి సబ్ మేజస్ట్రేటు అయేడు. రెండుచేతులా అధికారం. ఊరినిండా పలుకుబడి సంపాదించి మధ్యాహ్న సూర్యుడిలా వెలిగిపోతున్నాడు. లోగడ తాసీల్దారుగారి ఇంట్లో తన్ను చూసి తల లూపినపెద్దలు ఈనాడు తన దగ్గరకొచ్చి ఆనాడే తనీ స్థితిలోకి వస్తాడని తాము అభిప్రాయ పడినట్టు తెలియచేశారు. ఒకానొక ఎండ చల్లబడ్డ సాయంత్రం మంచి పొజిషనులోకి వచ్చి నందుకుగాను మేనల్లుడిని అభినందించడానికి వచ్చిన తాసీల్దారుగారు కనకాభరణాలతో కూడుకొన్న తమ జ్యేష్ఠకన్యకను చెప్పబోయి కామరాజు తోకని తొక్కేరు. ఆనాటినుంచీ వారిజాక్షులందూ, వైవాహికములందూ కామరాజుకి వళ్ళుమంట.

ఇంట్లో ఎదురుగుండా ఆడపురుగు కనిపించకూడదు. తల్లి తప్ప మరెవరూ వడ్డించకూడదు. మా అమ్మాయిని చేసుకొంటారా అని ఎవరూ అడగకూడదు. రాజముద్రవేసిన ఆర్డర్లుజారిచేశారు. నలభై ఏళ్ళ బిళ్ళ బంట్రోతు అప్పలస్వామి తప్పించి పిపీలికాది బ్రహ్మ పర్యంతం ఆ ఆజ్ఞలని శిరసా వహించేరు.

ఒక నాడు బజారునుంచి తెచ్చిన కూరలని ఇంట్లో అప్ప చెపుతున్న అప్పలస్వామిని చూసి కామరాజు తండ్రి నిట్టూర్చి "ఒరే మావాడో ఇంటివా డవడ్రా" అని కుమిలి పోయాడు అప్పలస్వామి ఆలోచించి ఆలోచించి "అంతా ఆభగవంతుడి దయ" అన్నాడు. అతగాడి ఆలోచన అయిదు నిముషాల క్రిందటి సంఘటనకి కారణం.

సంజెకడ అప్పలస్వామి దొరగారి దర్శనం చేసుకోలేదు. ఒక చిమ్మచీకటి కమ్మిన పాకలో సానబట్టిన కత్తిని ఓదారుస్తున్నాడు. ఆకారంలేని చెయ్యి అతడి మొగంమీది రక్కుళ్ళని తడిమింది.


# జామా ఆయిల్

## అన్ని విధములైన నొప్పులకు

## అద్భుత నివారిణి




అనేకములగు నకిలీ తైలములు మార్కెటులోనికి వచ్చియున్న కారణమున మా తైలమునకు యిప్పుడు పేరుతోసహా తయారు చేయబడిన ప్రత్యేక సీసాలను ఉపయోగిస్తున్నాము.

అసలైన జామా తైలమున్న సీసాలమీద
"జామా తైలము" అనే పేరు
అక్షరములలో 'ఎంబాస్' చేయబడ్డది.

మీ మందుల షాపులలోనుంచి ఒక సీసా తీసికొనండి.

**అమర్ చంద్ శోభా చంద్,**

కెమిష్టు అండ్ డ్రగ్గిస్టులు

**95, నైనియప్పనాయక్ వీధి : పి. టి, మద్రాసు 3.**

Source: Press Academy Website, Kinnera Patrika 1949

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan